నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

గురువారం 31, జూలై 2025 పేజీలు - 8





## జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీ

### గంజాయి డ్రగ్స్ తీసుకుంటే కఠిన చర్యలు తప్పవు

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : గంజాయి డ్రగ్స్ తీసుకుంటే కఠిన చర్యలు తప్పవని నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ అన్నారు. బుధవారం వారు మర్రిగూడ పోలీస్ స్టేషన్‌ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. కేసులకు సంబంధించిన వివరాల పురోగతిని ఎస్ఐ మునగాల కృష్ణారెడ్డిని ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మత్తు పదార్థాలు వాడే వ్యక్తుల సమాచారం ఇవ్వాలని మండల ప్రజలకు జిల్లా ఎస్పీ సూచించారు. భూ సమస్యల క్రైమ్ కేసులకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. పేకాట ఆడే వారి పై నిఘా ఉంచాలని ఎస్ఐ కృష్ణారెడ్డికి సూచించారు. ఫిర్యాదుదారులతో గౌరవంగా మాట్లాడాలని సిబ్బందికి సూచించారు. శివన్నగూడ ప్రాజెక్టు ముంపు గ్రామంలో ఒకటైన నర్సిరెడ్డిగూడ గ్రామానికి చెందిన ఉప్పరగొని యాదయ్య, కాకుల శివ, కాకుల సత్తయ్య, బొమ్మ కంటి యాదగిరి, ఉప్పరగొని భారతమ్మ వద్ద నుండి మాదరగొని ప్రసాద్ 940000 రూపాయలు తీసుకొని ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఇప్పిస్తానని నమ్మబలికి తమను మోసం చేసినట్లు బాధితులు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్‌కు విన్నవించారు. బాధితుల నుంచి ఫిర్యాదు తీసుకొని న్యాయం చేస్తానని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఏఎస్పీ మౌనిక, మర్రిగూడ ఎస్ఐ మునగల కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందజేస్తాం

### ప్రజా పాలనలో ప్రజల వద్దకే సంక్షేమ పథకాలు

### దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్





చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల కేంద్రంలోని శ్రీ రాఘ వేంద్ర ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూ రు చేసిన ఆహార భద్రత కార్డులను నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఆర్డీవో రమణా రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను 18 నెలలలోనే అమలు చేస్తున్నమని, మిగతా పథకాలను కూడా అమలు చేస్తామని అన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలు పాలించి ప్రజలకు రేషన్ కార్డులు,ఇండ్లు ఇవ్వకుండా మోసం చేసిందని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్షేమం,అభివృద్ధి పేరుతో పేదలకు పథకాలు అందచేస్తున్నామని అన్నారు. చింతపల్లి మండలానికి 1666 నూతన రేషన్ కార్డులు మంజూరు అయింది అన్నా రు. ప్రజా ప్రభుత్వం పేదల కోసం రేషన్ కార్డులు పంపిణీతో పాటు వారికి సన్న బియ్యం ఇచ్చే కార్యక్రమం చేబడుతున్నాం అని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 9 రోజులలోనే 9000 కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలో జమ చేశాం అని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఏక కాలంలో 2లక్షల రూపాయల వరకు రైతు రుణమాఫీ ద్వారా రైతుల ఖాతాలో జమ చేసిన ఏకైక ప్రభుత్వం ప్రజా

మిగతా 3లో

## సమస్యను పక్కదారి పట్టించేందుకు కేసీఆర్ పై తిట్ల పురాణం

### మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి

### మోత్కూర్, అడ్డగూడూర్ బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం

మోత్కూరు, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమస్యలు, ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలును పక్కదారి పట్టించేందుకే కేసిఆర్, కేటీఆర్‌ల పై తిట్ల పురాణం, నిందారోపణలు కాలయాపన చేస్తున్నారని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ఆరోపించారు. బుధవారం మండలంలోని పాటిమట్ల గ్రామంలోని లక్ష్మీనర్సింహాస్వామి ఫంక్షన్ హాల్‌లో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై మోత్కూర్, అడ్డగూడూరు బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ హెలిక్యాప్టర్‌లో నాగార్జునసాగర్ ప్రాజెక్టు గేట్లు ఎత్తి కృష్ణ నీటిని సముద్రంలోకి వదిలిన తాపత్రయము 50 ఎకరాలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సాగునీరు అందించే కన్నెపల్లి పంప్ హౌస్ ప్రారంభించడానికి

మిగతా 3లో





## అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు

### ప్రతి పేదవాడి కళ్ళలో ఆనందాన్ని చూడడమే కాంగ్రెస్ లక్ష్యం

### ఎమ్మెల్యే మందుల సామేల్



నూతనకల్, మేజర్‌న్యూస్ : అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేయ చేయడం తో పాటు ప్రతి ఒక్కరికి 6 కేజీల చొప్పున సన్న బియ్యం అందజేయడం, అర్హత కలిగిన ప్రతి పేద వాడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి పేదింటికలను నెరవేర్చి రాష్ట్రంలోని ప్రతి పేదవాడి కళ్ళలో ఆనందాన్ని నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సాయిరాం ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై నూతన రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీచేసి మాట్లాడారు.

మిగతా 3లో

# గోడుకొండ్ల గౌడ సంఘం నూతన కమిటీ ఎన్నిక

## అధ్యక్షులుగా పాలకుర్ల కృష్ణ గౌడ్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : గోడకొండ్ల గౌడ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పాలకుర్ల కృష్ణ గౌడ్, ఉపాధ్యక్షులుగా బాధపెల్లి లాలూ గౌడ్, ప్రధాన కార్యదర్శి మద్దెల ఎట్టయ్య గౌడ్, కార్యదర్శి లగ్గోని ఈదయ్య గౌడ్, ప్రచార కార్యదర్శిగా మొగతాల మహేష్ గౌడ్, కోశాధికారిగా అలువాల మనోహర్ గౌడ్, కమిటీ సభ్యులుగా బాధపెల్లి శ్రీకాంత్ గౌడ్, వల్లపు హరీష్ గౌడ్, సురిగి శ్రీకాంత్ గౌడ్, గౌడ సంఘం పెద్దల సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, గౌడ సంఘం నాయకులు, గ్రామ ప్రజలు, వివిధ పార్టీల నాయకులు, నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

# మెరుగైన సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే



హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ ః ప్రభుత్వ వసతి గృహాల్లోని విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మీసాల వీరబాబు అన్నారు. బుధవారం డివైఎఫ్ఐ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎస్టీ బాలుర హస్టల్‌ను సందర్శించి హస్టల్‌లోని విద్యార్థుల స్థితిగతులను పరిశీలించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన హస్టల్‌లోని వసతుల పరిస్థితి, ఆహార నాణ్యతా, పారిశుద్ధ్యం, వాతావరణం వంటి అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు ఇందిరాల నరేష్, కమిటీ సభ్యులు శంకర్, కృష్ణ, సాయి పాల్గొన్నారు.

# అధికార పార్టీకి తగిన గుణపాఠం చెబుతారు

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీకి ప్రజలు తగిన విధంగా గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్‌కుమార్ అన్నారు. బుధవారం పట్టణంలో ఆయన దివ్యాంగులతో ఎన్నికల మ్యానిఫెస్టో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభభుత్వం దివ్యాంగులకు ఇచ్చిన మాటలను నిలబెట్టుకోకపోవడం సమంజసమేనా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత శాసనసభ ఎన్నికల సమయంలో ప్రజలకు అమలు కానీ హామీలు ఇచ్చి మోసం చేసిందన్నారు. కార్యక్రమంలో పల్లెపంగ నాగరాజు, జిలకర్ర రామస్వామి, షేక్ ఇంతియాజ్, సారెడ్డి సుబ్బారెడ్డి, కృష్ణ, కనుకు జాషువా, దివ్యాంగులు చిట్టిప్రోలు వేణు,లక్ష్మణ్‌రావు, కర్ణాకర్, సఖి, నాగరాజు పాల్గొన్నారు.



# పులిచింతల ప్రాజెక్టుకు భారీగా వరదనీరు



చింతలపాలెం, మేజర్‌న్యూస్ ః నాగార్జునసాగర్ నుండి మొత్తం గేట్లు ఎత్తినీరు విడుదల చేస్తుండటంతో పులిచింతలకు భారీగా వరదనీరు వచ్చి చేరుతుంది. దీంతో పులిచింతల ప్రాజెక్టు వద్ద సందర్శకుల తాకిడి మొదలైంది. బుధవారం ఉదయం 11 గంటల వరకు ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వసామర్థ్యం 45.77 టిఎంసిలు కాగా పూర్తి నీటిమట్టం 175 అడుగులు కాగా ప్రస్తుతం 171.78 అడుగులకు చేరింది. ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో 3,00,652 క్యూసెక్కులు నమోదు కాగా, అవుట్‌ఫ్లో 2,06,837 క్యూసెక్కులు నమోదు అయింది. 8 రేడియల్ క్రస్ట్ గేట్లు 3 మీటర్లు ఎత్తి 1,88,837 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. లీకేజీల ద్వారా 400 క్యూసెక్కులు ప్రాజెక్టు ఎడమవైపు ఉన్న తెలంగాణ జె న్‌కో ద్వారా విద్యుత్ ఉత్పత్తి కోసం 17,600 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. పులిచింతల విద్యుత్ కేంద్ర సామర్థ్యం 120 మెగావాట్లు కాగా ప్రస్తుతం నాలుగు యూనిట్ల ద్వారా 105 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతుంది.

# సీఎమ్మార్ బకాయిలు ఉంటే కేటాయింపులు ఇవ్వొద్దు : జిల్లా కలెక్టర్




సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ ః సీఎమ్మార్ ధాన్యం పెండింగ్ ఉన్న మిల్లులకు వచ్చే సీజన్‌లో ఎట్టి పరిస్థితుల్లో కేటాయించేది లేదని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ స్పష్టం చేశారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో పౌర సరఫరాల శాఖ అధికారులతో అదనపు కలెక్టర్ పి రాంబాబుతో కలిసి 2023-24 పెండింగ్‌లపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బకాయిలు పెండింగ్‌లో ఉన్న మిల్లర్లు గడువులోగా సీఎమ్మార్ ధాన్యాన్ని అందించాలని ఆదేశించారు. సీఎమ్మార్ పెండింగ్ ఉన్న మిల్లర్లకు వచ్చే సీజన్‌లో కేటాయించేది లేదన్నారు. బకాయి ఉన్న మిల్లర్లు 100శాతం బ్యాంక్ గ్యారెంటీ ఇస్తేనే ఆ మిల్లులకు సీఎమ్మార్ ధాన్యాన్ని కేటాయించడం జరుగుతుందని తెలిపారు. మిల్లర్లు సీఎమ్మార్ ధాన్యాన్ని వేగంగా అందించేలా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ మోహన్‌బాబు, ఏసీఎస్ఓ శ్రీనివాస్‌రెడ్డి, ఎయం బెనర్జీ, డీటీలు, ఆర్ఐలు పాల్గొన్నారు.

# ముక్త్యాలబ్రాంచ్ మేజర్ కెనాల్‌కు సాగునీటిని విడుదల చేయాలి

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః ముక్త్యాల బ్రాంచ్ మేజర్ కె నాల్ ఆయకట్టు ప్రాంతానికి సాగునీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు కొండా హరీష్‌గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సాగునీటిని విడుదల చేయాలని కోరుతూ ఆర్డీవో కార్యాలయంలోని డిఏవోకు ఆయన బిజెపి



నాయకులతో కలసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నప్పటికి నీటిని విడుదల చేయకపోవడం దురదృష్టకరమన్నారు. రైతులు నార్లు పోసుకుని నీటి కోసం ఎదురు చూస్తున్నా నీటిని విడుదల చేయకపోవడంతో నార్లు ఎండిపోయే పరిస్థితి దాపురించిందన్నారు. రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన సమయంలో కాల్వలు మరమ్మత్తుల పేరుతో సాగునీటి విడుదలను జాప్యం చేయడం తగదన్నారు. నాసికరమైన పనులు చేస్తూ ప్రజాధనాన్ని వృధా చేస్తున్న కాంట్రాక్టర్‌పై తక్షణమే చర్యలు తీసు కోవాలన్నారు. కాంక్రీట్ పనులను నిలిపివేసి సాగునీటిని విడుదల ఆయన ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు గుండా గోపి, విజయ్,గుండా నాగరాజు పాల్గొన్నారు.

# ఫించన్‌దారుల జిల్లా మహాసభను విజయవంతం చేయాలి



అడవిదేవులపల్లి, మేజర్‌న్యూస్ ః ఆగస్టు 1వ తేదీన మిర్యాలగూడలో జరిగే వికలాంగుల, చేయూత ఫించన్‌దారుల జిల్లా మహాసభను విజయవంతం చేయాలని విహెచ్‌పిఎస్ మండల సీనియర్ నాయకులు రమావత్ నాగేశ్వరరావు, మండల అధ్యక్షులు కలకొండ హరీష్‌మాదిగలు వికలాంగులు,పెన్సన్‌దారులను కోరారు. బుధవారం మండలంలోని కొత్తనందికొండ గ్రామంలో ఎంఆర్‌పిఎస్, విహెచ్‌పిఎస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికలాంగుల, చేయూత ఫించన్‌దారుల జిల్లా మహాసభకు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ హజరవు తున్నందున ఫించన్‌దారులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో కోట్ర వెంకటేశ్వర రావుమాదిగ, నారాయణ,దైద వెంకయ్య పాల్గొన్నారు.

# కొనసాగుతున్న వందరోజుల ప్రణాళిక కార్యక్రమం




నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః మున్సిపాలిటి పరిధిలో వందరోజుల ప్రణాళిక కార్యక్రమం కొనసాగుతున్నది. బుధవారం మున్సిపాలిటి పరిధిలోని 04,12,13 వార్డులో వందరోజుల ప్రణాళిక కార్యక్రమంలో ఆయా వార్డుల ప్రజలకు మున్సిపల్ కమిషనర్ యడవెల్లి అశోక్‌రెడ్డి, అధికారులు తడిపొడ చెత్త వేరే చేయువిధానం, ఇంటి కంపోస్టు ఎరువు తయారీ విధానంపై అవగాహ న కల్పించారు. డెంగ్యూ, మలే రియా వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ,వార్డు అధికారులు పాల్గొన్నారు.

# బీసీఐక్య కులాల సమావేశాన్ని జయప్రదం చేయాలి

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః ఆగస్టు1వ తేదీన పట్టణంలోని విశ్వబ్రాహ్మణ సత్రంలో నిర్వహించే బీసీ కులాల ముఖ్య నాయకుల సమావేశాన్ని జయప్రదం చేయాలని బీసీ నాయకులు ధూళిపాళ ధనుంజయనాయుడు బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే అవసరంపై సమావేశంలో చర్చించి భవిష్యత్తు కార్యక్రమాన్ని రూపొందించనున్నట్లు తెలిపారు. బీసీలు 42 శాతం రిజర్వేషన్ సాధించలేకపోతే బీసీలు మరో పది సంవత్సరాలు వెనుకబాటు తనానికి గురవుతారని ఆయన అన్నారు. పట్టణాభివృద్ధి కొరకు బీసీలు చేయాల్సిన పోరాటం గురించి చర్చించనున్నట్లు తెలిపారు. పట్టణంలో బైపాస్ రోడ్డు నిర్మాణం కొర కు స్థానిక మంత్రితో పాటు ఎంపి కూడా కృషి చేయాలని ఆయన కోరారు.

# సమస్యను పక్కదారి పట్టించేందుకు కేసీఆర్ పై తిట్ల పురాణం

*(మొదటిపేజీ తరువాయి)*

ఎందుకు ముందుకు వెళ్లడం లేదని ప్రశ్నించారు. ఆంధ్రకు నీళ్లు ఇచ్చే ఉత్సాహం, తెలంగాణ ప్రజలకు ఇవ్వడం కనబడటం లేదన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు బనకచర్ల ప్రాజెక్టు అనుమతుల కొరకు కాళేశ్వరం కన్నేపల్లిని నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కు చేతకాకపోతే కెసిఆర్‌కు అప్ప చెప్పమని, నాలుగైదు రోజుల్లో చివరి ఎకరం వరకు నీళ్లు అందించి చూపిస్తామని, తెలంగాణలో ఖాళీ ఉన్న రిజర్వాయర్లు, చెరువులు, చెక్ డ్యాములు నింపుతామని సవాలు విసిరారు. లేదంటే తెలంగాణ ద్రోహులుగా శాశ్వతంగా మిగిలిపోతారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పదవి కోసం ఎటువంటి ద్రోహానికైనా పాల్పడతాడని విమర్శించారు. ముఖ్యమంత్రి, మంత్రులు చిల్లరగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. బిఆర్ఎస్ పరిపాలనలో ప్రధాని మోడీ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. ప్రధాని మోడీ సిబిఐ, ఈడి తో ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిఐడి, ఏసీబీతో బిఆర్ఎస్ నాయకులను బెదిరిస్తున్నారని, తప్పు చేయని తాము ఎంతవరకు భయపడమని తెలిపారు. స్థానిక ఎన్నికలలో బిఆర్ఎస్ శ్రేణులు సమిష్టిగా పనిచేసి, బిఆర్ఎస్ జండా ఎగిరే విధంగా కృషి చేయాలన్నారు. పార్లమెంట్ మాజీ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, హుజూర్ నగర్ ఇన్ ఛార్జ్ వంటెద్దు నర్సింహారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్ కుమార్, బూడిద బిక్షమయ్య గౌడ్, జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలు చేయడంలో విఫలం చెందిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలు, 13 పథకాలు, ఇచ్చిన హామీల అమలుపై నిలదీయాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని బిఆర్ఎస్ శ్రేణులకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలని ప్రజలకు తెలిసేలా పనిచేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దశాబ్ద కాలంగా బీసీలను మోసం చేస్తూనే ఉందన్నారు. కలిసికట్టుగా పనిచేసి వచ్చే ఎన్నికలలో బిఆర్ఎస్ గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. హామీల అమలు అయ్యేంతవరకు పోరాడాలని అన్నారు. బనకచర్ల ప్రాజెక్టు, కన్నెపల్లి పంప్ హౌస్ సంబంధించిన వీడియోలను ప్రదర్శించారు. గాదరి కిషోర్ కుమార్ అధ్యక్షుడు జరిగిన ఈ సమావేశంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నేవూరి ధర్మేందర్ రెడ్డి, మోత్కూర్, అడ్డగూడూరు మండలాల అధ్యక్షులు పొన్నబోయిన రమేష్, కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు కొణతం యాకూబ్ రెడ్డి, చిప్పలపల్లి మహేంద్ర నాథ్, రచ్చ లక్ష్మీనరసింహారెడ్డి, జంగ శ్రీను, గజ్జి మల్లేష్, మరి అనిల్, పొన్నాల వెంకటేశ్వర్లు, అంజయ్య, జ్యోతి, సత్యం గౌడ్, అయోధ్య, సోమల్లు, నాగయ్య, రాజిరెడ్డి, గణేష్, విష్ణు, శైలజ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు

*(మొదటిపేజీ తరువాయి)*

గత పది సంవత్సరాలుగా ఏ ప్రభుత్వం పేద ప్రజలను పట్టించుకోలేదని, ఉత్తం కుమార్ రెడ్డి నాయకత్వంలో జిల్లాలో సన్నబియ్యం పంపిణీ, హుజూర్నగర్‌లో నూతన రేషన్ కార్డులో పంపిణీ, తిరుమలగిరిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందని గుర్తు చేశారు. అర్హులైన నిరుపేదలకు, ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం పేదలకు రేషన్ కార్డులు, ఇల్లు లేని వారికి ఇండ్లు,విద్యార్థులకు మెస్ ఛార్జీలు, కాస్మొటిక్ చార్జీలు పెంచి అన్ని రకాల సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. ఇది పేదల ప్రభుత్వమని ఎప్పుడు పేదలకు అండగా ఉంటామని తెలిపారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే నా లక్ష్యమని పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ మాట్లాడుతూ మండలంలో 1959 నూతన రేషన్ కార్డులను మంజూరు చేయడం జరిగిందని, మొత్తం 6398 మంది నూతన రేషన్ కార్డు సభ్యుల పేర్లు నమోదు చేయడం జరిగిందని, అర్హులైన ప్రతి ఒక్కరూ రేషన్ కార్డు కొరకు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. అర్హులైన, నిరుపేద, ఇల్లులేని వారికి మండలంలో 280 మంది ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేసినట్లు వారు తెలిపారు. దశలవారీగా 5 లక్షల రూపాయలు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రం నూతన భవన నిర్మాణానికి ఎమ్మెల్యే మందుల సామేల్ శంకుస్థాపన చేశారు. తదుపరి దిర్శనపల్లి గ్రామంలో నూతన అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వేణు మాధవరావు, మండల స్పెషల్ ఆఫీసర్ యాదగిరి, మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, వైస్ చైర్మన్ సిహెచ్ వెంకన్న, పిఎసిఎస్ చైర్పర్సన్ నాగం జయసుధ, తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గట్టి కొప్పుల రాంరెడ్డి ఆశయాలను సాధించాలి

### వర్ధంతి సభలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : సిపిఎం సీనియర్ నాయకులు గట్టిగొప్పుల రాంరెడ్డి ఆశయాలను సాధించేందుకు కార్యకర్తలకు కృషి చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. గట్టి గొప్పుల రామ్ రెడ్డి ఆరో వర్ధంతి సందర్భంగా మండలంలోని తడకమ్మల గ్రామంలో ఆయన విగ్రహానికి స్థూపానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడకమల గ్రామానికి సుదీర్ఘకాలంగా సర్పంచిగా పనిచేసి పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎంతో కృషి చేశారన్నారు. గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు, ప్రజా రవాణా విద్య వైద్య తరంగాలు అభివృద్ధి కోసం ప్రత్యేకంగా పాఠశాలలు ఆస్పత్రులు నిర్మించారని చెప్పారు. మిర్యాలగూడ డివిజన్‌లో పార్టీ నిర్మాణం కోసం ఆయన ఎంతో కృషి చేశారని చెప్పారు. నిత్యం పేద ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. ఆయన చూపిన మార్గాన్ని కార్యకర్తలు ఆచరణలో అమలు చేసి ఆశయాలను నెరవేర్చాలని కోరారు. పేద ప్రజల కోసం నిరంతరం ఎర్రజెండానే పోరాటాలు చేస్తుందని అన్ని వర్గాల ప్రజలు ఎర్రజెండాకు అండగా నిలబడాలని కోరారు. సిపిఎం మండల కార్యదర్శి మూడవత్ రవి నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు పరశురాములు, సీనియర్ నాయకులు గాదె పద్మ, మాజీ సర్పంచ్, చినగని సైదమ్మ, వెంకటయ్య, సీనియర్ జర్నలిస్టు పుండరాచారి, నాయకులు చౌగాని వెంకన్న, పిల్లుట్ల సైదులు, ఉన్న వెంకటేశ్వర్లు, గోవర్ధనా, రమణ రెడ్డి, అరుణ, కరిమున్నిసా, పులమ్మ, ఊర్మిళ, శాఖ కార్యదర్శి నగేష్, లచ్చయ్య, పుల్లయ్య, శ్రీను, గుంట శ్రీను కుటుంబ సభ్యులు వినాయక రెడ్డి, వనజాత, శ్రీదేవి, రమాదేవి, జోయ తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరి కుటుంబ సభ్యులను పరామర్శించిన గొంగిడి మహేందర్ రెడ్డి



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : బుధవారం ఆలేరు పట్టణానికి చెందిన వడ్డెర సంఘం అధ్యక్షుడు దండుగుల యాదగిరి అనారోగ్యంతో మరణించగా వీరి పార్థివ దేహానికి పూల మాలవేసి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ఇట్టి కార్యక్రమంలో ఆలేరు మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గ్యాదపాక నాగరాజు, జిల్లా గ్రంథాల డైరెక్టర్ బాలస్వామి, మాజీ సర్పంచ్ కందుల శంకర్, పట్టణ ప్రధాన కార్యదర్శి దయ్యాల సంపత్, జూకంటి వెంకటేష్, మర్ల సాయి, సోషల్ మీడియా కన్వీనర్ కటకం బాలరాజు, చింతపండు సుదర్శన్ తదితరులు ఉన్నారు.

# 100 రోజుల కార్యక్రమములో భాగంగా పలు వార్డులలో పనుల పై అవగాహన

### – కమిషనర్ రాజలింగం



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల కార్యక్రమంలో భాగంగా నేడు 58వ రోజు అయినందున భువనగిరి పురపాలక సంఘంలో మున్సిపల్ కమిషనర్ జి. రామలింగం వివిధ వార్డులలో పర్యటించి ఈ క్రింద తెలిపిన వివిధ పనులను చేపట్టడం జరిగింది అని అన్నారు. వార్డు వార్డులో అనగా వార్డు నెం. 2, 3, 4, 6, 10, 16, 23, 33లలో యందు తడి చెత్త అనగానేమి పొడి చెత్త అనగానేమి వివరముగా ప్రతి గృహిణికి వివరించి మరియు పారిశుధ్య వాహనానికి ఏ విధంగా అందించాలో వారికి వివరంగా వివరించడం జరిగింది అని అన్నారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా దోమల నివారణకై ఇట్టి వార్డులలో స్ప్రే చేయించడం మరియు నిల్వ ఉన్న నీటి గుంతలలో ఆయిల్ బాల్స్ వేయడం జరుగుతుంది అని తెలిపారు.రోడ్డుకు ఇరువైపులా ఉన్నటువంటి పిచ్చి మొక్కలను, చెత్తాచెదారమును శుభ్రం చేయడం జరుగుతుంది అని అన్నారు.దోమల నివారణకై నిల్వ ఉన్న నీటి పాత్రలను, నీటి గోళాలను, టైర్లు ట్యూబులు, ఇతర పరిసరాలలో ఉన్నటు వంటి నీటిని శుభ్రం చేయడం జరిగింది అని తెలిపారు. కమర్షియల్ అసెస్మెంట్ కలిగి యుండి ట్రేడ్ లైసెన్స్ లేని వాటిని గుర్తించి అటు గుర్తించిన వాటికి వెంటనే జరుగుతున్నది అని అన్నారు.అదేవిధంగా భువన్ సర్వే కార్యక్రమంలో భాగంగా అండర్ అస్సెస్డ్ వాటిని గుర్తించి వాటి యొక్క కొలతలు తీసుకుని భువన్ సాటిలైట్ యాప్ ద్వారా ఆన్లైన్ చేయొచ్చు పన్నులు విధించడం జరుగుతుంది అని తెలిపారు. ఇటి కార్యక్రమంలో రెవెన్యూ అధికారి, రెవెన్యూ ఇన్స్ పెక్టర్స్, శానిటరి ఇన్స్పెక్టర్, వార్డు ఆదికారులు, సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందజేస్తాం

*(మొదటిపేజీ తరువాయి)*

ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం. కార్పోరేట్ స్థాయిలో వైద్యం చేయించడం కోసం ఆరోగ్యశ్రీ పథకాన్ని 5లక్షల రూపాయల నుండి 10 లక్షల ప్రభుత్వం పెంచింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమణారెడ్డి, తహిసిల్దార్ రమాకాంత్ శర్మ, వివిధ హొదాల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యుఐ నాయకులు, మహిళలు, రేషన్ కార్డుల లబ్ధిదారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# తాటిచెట్టు పై నుండి పడి గీత కార్మికుడు మృతి



రాజపేట, మేజర్‌న్యూస్ : ప్రమాదవశాత్తు తాటిచెట్టు పైనుండి పడి గీత కార్మికుడు మృతి చెందాడు. ఈ ఘటన రాజపేట మండలం దూది వెంకటాపురంలో గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. ఎస్ఐ అనిల్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గోడిసెల శ్రీరాములు (48) రోజు మాదిరిగానే కల్లు తీసేందుకు తాటిచెట్లు ఎక్కేందుకు ఉదయం 6 గంటలకు వెళ్లాడు. చెట్టు ఎక్కుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు మోకు జారడంతో కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. శ్రీరాములకు భార్య భాగ్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆలేరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు ఎస్ఐ అనిల్ కుమార్ తెలిపారు.

# నీలకంఠ రామలింగేశ్వర స్వామి ఆలయంలో సినిమా షూటింగ్



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : శివన్నగూడ శ్రీ నీలకంఠ రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో గ్రామపంచాయతీ సినిమా షూటింగ్ నిర్వహించినట్లు ఆలయ చైర్మన్ రాపోలు యాదగిరి తెలిపారు. బుధవారం గ్రామపంచాయతీ సినిమాకి సంబంధించి కీలకపాత్ర చేస్తున్న సీనియర్ హీరోయిన్ అలనాటి అందాల తార రాశి, హీరోయిన్ దివిజా ప్రభాకర్, హీరో మహావీర్, ప్రశాంత్ పై కొన్ని సన్నివేశాలు డైరెక్టర్ సురిగి వెంకట్ చిత్రీకరించారు. అనంతరం డైరెక్టర్ సురికి వెంకట్ మాట్లాడుతూ గ్రామానికి చెందిన చదువుకున్న యువత గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ పోటీ చేస్తూ గ్రామంలో ఉన్న పెత్తందారులను ఎదిరించి ఎలా గెలుస్తారనే కథాంశంతో సినిమా ఉంటుందని ఆయన తెలిపారు. శ్రీకర స్టూడియో బ్యానర్ పై ప్రియతమ్, శ్రీధర్ సంయుక్తంగా ఈ సినిమాని నిర్మిస్తున్నారు. డిఓపిగా భాస్కర్ చరణ్, శ్వేత చౌదరి, అశ్విని తదితర తారాగణం పాల్గొన్నారు.

## విద్యార్థుల చైతన్యానికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

# యువ వికాస్ కార్యక్రమం ఏర్పాటు



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ నూతనకల్ ఆధ్వర్యంలో బుధవారం యువ వికాస్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో 8,9,10 తరగతులకు చెందిన 200 మంది విద్యార్థులు పాల్గొనగా మోటివేషనల్ స్పీకర్ లయన్ పూర్ణ శశికాంత్ విద్య, వ్యక్తిత్వ వికాసం, డ్రగ్స్ నిర్మూలన, భవిష్యత్తు లక్ష్యాలను చేరుకోవడానికి అవసరమైన మెలుకువలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మంచి అలవాట్లు, సమయపాలన, ఆత్మవిశ్వాసం అనేవి విజయానికి సోపానాలని వివరించారు. అనంతరం మండల విద్యాధికారి రాములు నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఎంచుకున్న లక్ష్యాలను సాధించాలనే తపన విద్యార్థిదశ నుండే రావాలని తెలిపారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ బందు కృష్ణయ్య మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని క్రమశిక్షణతో ముందుకు సాగితే ఎలాంటి విజయాన్ని అయినా సాధించవచ్చు అని సూచించారు. ఈ కార్యక్రమంలో జోన్ ఛైర్ పర్సన్ లయన్ కొండపల్లి లక్ష్మారెడ్డి, లయన్ నాగార్జున రెడ్డి, ప్రధాన కార్యదర్శి లయన్ నాగం సుధీర్ రెడ్డి, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ లయన్ షేక్ నాగుల్ మీరా, ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, రామ్ కుమార్, ముంతాజ్ భాను, స్వాతి మాధవి, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ భువనగిరి జిల్లా కార్యవర్గ సభ్యునిగా పల్లే శేఖర్ రెడ్డి

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : సిపిఐ జిల్లా 4వ మహసభ మంగళవారం వలిగొండలో జరిగిన మహసభలో జిల్లా కార్యవర్గ సభ్యులుగా పల్లే శేఖర్ రెడ్డి ఎన్నికయ్యారు. ఆయనమాట్లాడుతూ గతంలోవిద్యార్థిసంఘం,పురపాలక కార్యదర్శిగా, మండల కార్యదర్శిగా సేవలందించినట్లు తెలిపారు.సేవలను గుర్తించి బాధ్యత ఇవ్వడం సంతోషకరమన్నారు. ఎన్నికకు సహకరించిన రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబ శివ రావు, జాతియ సమితి సభ్యులు పల్ల వెంకట్ రెడ్డి ఎంఎల్‌సి నెలికంటి సత్యం, దామోదర్ రెడ్డి, శ్రీరాములకు దన్యవాదాలు తెలిపారు.

# శ్రీ పద్మావతి అమ్మవారికి నవ కలశ పూర్వక పంచామృతాభిషేకం



భువనగిరి, మేజర్‌న్యూస్ : సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో సువర్ణ బిందె తీర్ధమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 7 గంటలకు అనంతనామధేయుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను నిర్వహించారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రావణ మాసం సందర్భంగా శ్రీ పద్మావతి అమ్మవారికి నిత్యార్చనలు పూర్తి అయిన తరువాత, నవ కలశ పూర్వక పంచామృతాభిషేకం నిర్వహించారు. సందర్భంగా స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య పాదారవిందములకు ఒక వంద ఎనిమిది బంగారు అష్టదళ పద్మ పుష్పాలతో, శ్రీ స్వామివారికి అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాదపద్మార్చన సేవ చేయడం జరిగింది. భక్తులు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ఆనంద పరవశులైనారు. ఉదయం స్వర్ణగిరి క్షేత్రంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు అష్ట ఐశ్వర్య ప్రాప్తి కోసం మహాలక్ష్మి హోవనం నిర్వహించారు. ఉదయం 10:30లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి, సువర్ణభరిత వజ్రాభరణాలతో, సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీ స్వామివారి కల్యాణమహోత్సవాన్ని తిలకిస్తూ దివ్యానుభూతిని పొందారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. స్వర్ణగిరి దివ్య దేవస్థానంలో సాయంత్రం 7:30 నిమిషాలకు శ్రావణమాసం పురస్కరించుకొని శ్రీ పద్మావతి అమ్మవారికి సహస్ర కుంకుమార్చన సేవ అర్చక స్వాములు నిర్వహించారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

## లిటిల్ ఛాంపియన్ స్కూల్లో

# గ్రీన్ ప్లాంటేషన్ డే




గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండల కేంద్రంలో రోజు లిటిల్ చాంపి యన్స్‌లో గ్రీన్ ప్లాంటేషన్ డే బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణంలో వివిధ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పిల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని, ప్రకృతి మనకు ఎన్నో ఇచ్చింది. మనం కూడా ప్రకృతిని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పిల్లి శ్రీనివాస్, రొండి వెంకన్న, ఉపాధ్యాయులు కడారి స్వామి, బందారు ఉపేందర్, నవీన్, నరేష్, పిల్లి పరిమళ, చంద్రకళ, రమాదేవి జిన్ని, సుబ్బి, జ్యోత్స్న, అఖిల, హసీనా, సోనాలి, జ్యోతి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# గొర్రెలు, మేకలకు నీలి నాలుక టీకాలు వేయించాలి

## మండల పశువైద్యాధికారి చంద్రారెడ్డి



రాజపేట, మేజర్‌న్యూస్ : గొర్రెలు,మేకలకు నీలి నాలుక టీకాలు వేయించకపోతే నోటి పుండ్లు, జ్వరం వచ్చి నిరసించి చనిపోయే అవకాశం ఉందని రాజాపేట మండలం పశువైద్యాధికారి డాక్టర్ చంద్రారెడ్డిఅన్నారు. బేగంపేట గ్రామంలో బుధవారం గొర్రెలు, మేకలకు నీలి నాలుక జబ్బు రాకుండా టీకాలు వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రారెడ్డి మాట్లాడుతూ గొర్రెలు, మేకల పెంపకదారులకు నీలి నాలుక జబ్బు, కాలిపుండు జబ్బు వర్షాకాలంలో వచ్చే అవకాశం ఉందని గొర్రెల మేకల పెంపకదారులు కొట్టాల చుట్టూ ఉండే పరిసరాలు పరిశుభ్రంగా నీరు నిలబడకుండా ఉంచుకోవాలని, సాయంత్రం సమయంలో కొట్టాలలో వాయిల్ ఆకుతో గాని వేపాకుతో గాని పొగ పెట్టి నీలి నాలుక జబ్బు రాకుండా చర్యలు తీసుకోవాలిని, ఫ్యాన్లు పెట్టి దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకొని వారానికి ఒకసారి కొట్టాలలో పొడి సున్నం చల్లి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గొర్రెల, మేకల కాళ్ళు గిట్టలు, నోటి లోపల, నాలుకను పొటాషియం పెర్మంగానేట్ ద్రావణంతో శుభ్రంగా కడిగి పసుపు గ్లిసరైన్, బోరిక్ యాసిడ్ మిక్స్ చేసి మిశ్రమం తయారుచేసి నాలుక మీద నోట్లో భాగమంతా పూతలాగా రాయాలన్నారు, మొత్తం 493 గొర్రెలకు నీలి నాలుక టీకాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కే.గోపిరెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీకాంత్, అటెండర్ తదితరులు ఉన్నారు.

# సమాధులు కూల్చిన వారి పై చర్యలు తీసుకోవాలి

భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణంలోని తాతా నగర్ వద్ద ఉన్న స్మశాన వాటికలో సమాధులు (గోరీలు) కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలని బహుజన స్మశాన వాటికల పరిరక్షణ సమితి డిమాండ్ చేసింది. సమాధులను కూల్చిన స్మశాన వాటిక వద్ద నిరసన కార్యక్రమం తెలిపారు. ఈ సందర్భంగా సమితి నాయకులు పెంట నరసింహ, ఎనబోయిన ఆంజనేయులు, ఉడుత భాస్కర్, సాధు విజయ్‌లు మాట్లాడుతూ పట్టణంలోని తాతానగర్‌లో 164 సర్వే నంబర్‌లో గల ఒక ఎకరం 6 గంటల భూమిలో గత 60 సంవత్సరాల నుండి పట్టణంలోని ముదిరాజ్, గంగపుత్ర కులస్తులు మరణిస్తే ఇక్కడే ఖననం చేసేవారని చెప్పారు. పట్టణం దినదిన అభివృద్ధి చెందటంతో హైదరాబాద్ హనుమకొండ రహదారి ఎడమ వైపు కలిగి ఉన్న సమాధుల భూములకు రెక్కలు రావడంతో ఈ భూములు తమవే అంటూ తామే పట్టిదారులమంటూ కొందరు స్థానికుల సహకారంతో సమాధులను కూల్చి వేశారని ఆరోపించారు. అప్పట్లో సమాధులు (గోరీల)కోసం ఎకరం 6 గుంటలు కేటాయించడం జరిగింది అని, ముఖ్యంగా ఈ సర్వే నెంబర్లు అందుకోసం సుమారు 80 నుండి 90 సమాధులను తొలగించారని చెప్పారు. గతంలో కొందరు ముదిరాజుల సమాధులను కూల్చి వేసే ప్రయత్నం చేయగా భువనగిరి టౌన్ పోలీసులు వారిపై కేసు నమోదు చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మరొకసారి ఇరువర్గాలు చేసుకున్న ఫిర్యాదుల మేరకు మరో వర్గం వారి పై కేసు నమోదు చేసినట్లు తెలిసింది. రెండు కేసులు కోర్టులో పెండింగ్లో ఉన్నప్పటికీ కొందరు నేతల సహకారంతో సమాధులను తొలగించి భూములను అమ్ముకునేందుకు చేస్తున్న ప్రయత్నాలను ప్రభుత్వాధికారులు అడ్డుకొని భవిష్యత్తు తరాల కోసం వైకుంఠ ధామంగా ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేశారు. తరతరాలుగా కొనసాగుతూ వస్తున్న ముదిరాజులు గంగపుత్రుల, ఇతరేతర కులాల బొందల గడ్డ స్థలాలను కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కులస్తులు బీసుకుంట్ల సత్యనారాయణ, బోయిన బాలయ్య, శాగంటి నరసింహ, గుర్రాల మల్లేష్, శివశంకర్, భగత్, మంద అశోక్, సామల భాస్కర్, గుర్రాల శివ నాగేందర్, నాగరాజు పాల్గొన్నారు.



# గీత కార్మికులకు కాటమయ్య కిట్ల పంపిణీ



తిరుమలగిరి, మేజర్‌న్యూస్ ః మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలోని 472 మంది గీత కార్మికులకు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ కాటమయ్య కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్లు గీత కార్మికులు తాటి చెట్లు ఎక్కినప్పుడు ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు ఆధునిక టెక్నాలజీతో రూపొందించిన కిట్లను ప్రభుత్వం అందజేస్తుందన్నారు. బిసి కార్పోరేషన్, ఎక్సైజ్ శాఖల ద్వారా తెలంగాణ కల్లు గీత కార్మికుల సహకార ఆర్థిక సంఘం సహకారంతో సేఫ్టీ కిట్లను లబ్ధిదారులకు అందజేస్తున్నట్లు తెలిపారు. గీత కార్మికులను ఆదుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. కుల వృత్తులకు చేయూత అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ ఎల్సోజు చామంతి, తహసీల్దార్ హరిప్రసాద్, ఎంపిడిఓ లాజర్, మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ జుమ్మిలాల్, శాగంటి రాములు, బిసి కార్పోరేషన్ అధికారులు, ఎక్సైజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో వాహనాలు తోలడం ప్రమాదం

### వారం రోజుల్లో 350 మందిపై డ్రంకన్ డ్రైవ్ కేసులు పట్టుబడ్డ వారిలో 8 మందికి జైలు.. ఇతరులకు జరిమానా ః జిల్లా ఎస్పీ



సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ ః మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నారని జిల్లా ఎస్పీ కె.నరసింహ ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. వారు ఇతరులను ప్రమాదంలో పడేస్తున్నారని, ప్రమాదాల నివారణ కోసం జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా ప్రతిరోజు వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గత వారం రోజులుగా 350 మందిపై డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు వివరించారు. జరిమానా మార్పు కోసమేనని పేర్కొన్నారు. ఎవ్వరూ కూడా మద్యం మత్తులో వాహనాలు తోలవద్దని కోరారు. మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ పలుమార్లు పట్టుబడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రోడ్లపై ప్రయాణ సమయంలో ముందు జాగ్రత్తలతో ప్రమాదాలు నివారించవచ్చని స్పష్టం చేశారు.

# లక్ష్యంపై గురిపెడితే ఉన్నత స్థాయికి ఎదుగుతారు

### – జీనియస్ ప్రపంచ రికార్డు హోల్డర్ ప్రముఖ ఇంద్రజాలికుడు గద్దపాటి రామక్రిష్ణ

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ః లక్ష్యంపై గురిపెడితే ఉన్నత స్థాయికి ఎదుగుతారని జీనియస్ ప్రపంచ రికార్డు హోల్డర్ ప్రముఖ ఇంద్రజాలికుడు గద్దపాటి రామక్రిష్ణ తెలిపారు. బుధవారం లయన్స్ క్లబ్ చౌటుప్పల్ సేవా ఆధ్వర్యంలో మండల, పురపాలక పరిధిలోని డి.నాగారం, తంగడపల్లి ఉన్నత పాఠశాలలో ఇంద్రజాల ప్రదర్శన, వ్యక్తిత్వ వికాస శిక్షణ కార్యక్రమాలలో ఆయన పాల్గోని మాట్లాడారు. కులం, మతం, పేదరికం పతిభకు అడ్డంకి కాదని, క్రమశిక్షణ ఆత్మవిశ్వాసంతో ఉన్న స్థాయికి ఎంతోమంది ఎదిగారని అన్నారు. సమయాన్ని ప్రణాళిక ప్రకారం వినియోగించుకోవలని తెలిపారు. చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ ఆరోగ్యాలు కాపాడుకోవలన్నారు. అబ్దుల్‌కలాం ను ఆదర్శంగా తీసుకోవలన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ గురువారావు, హెచ్ఎం డి భార్గవి, లయన్స్ క్లబ్ సేవా చైర్మోన్ టి జగన్నథ్, కార్యదర్శి అతహర్ పాష, కొశాధికారి ఎస్ మంగయ్య, ప్రశాంత్, సంపూర్ణ చారి పాల్గోన్నారు.

# సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శిగా యానాల దామోదర్ రెడ్డి

### – స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి

### – పార్టీ బలోపేతంతో పాటు ప్రజా, రైతు, కార్మికుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు

### – విజయవంతంగా ముగిసిన సిపిఐ జిల్లా 4వ మహాసభలు



భువనగిరి టౌన్, మేజర్‌న్యూస్ : జిల్లాలోని ప్రధాన సమస్యల పైన 15 తీర్మాలను ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన జిల్లా మహాసభ విలేఖరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ రానున్న రోజుల్లో సిపిఐ పార్టీని యాదాద్రి భువనగిరి జిల్లాలో నిర్మాణ పరంగా బలోపేతం చేసి, మహాసభలో చేసిన 15 తీర్మానాలపై భవిష్యత్తులో పోరాటాలు ఉద్యమాలు నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తామని, స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని నూతనంగా ఎన్నికైన సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం భువనగిరి పట్టణంలోని రాఘవేంద్ర బ్యాంకెట్ హాలో నిర్వహించిన వేలేఖరుల సమావేశంలో నూతనంగా ఎన్నికైన జిల్లా కార్యవర్గ సభ్యులు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా దామోదర్ రెడ్డి మాట్లాడుతూ వలిగొండ మండల కేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్‌లో నిన్న 29 జూలై 2025 నాడు జరిగిన సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా 4వ మహాసభలో ముఖ్యఅతిధులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి మరియు కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివ రావు, సిపిఐ జాతీయ సమితి సభ్యులు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోద శ్రీరాములు హాజరైనారని రాష్ట్ర నాయకత్వం సమీక్షంలో 17 మంది కార్యవర్గ సభ్యులుగా మరియు 45 మంది కౌన్సిల్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని అందులో సిపిఐ జిల్లా కార్యదర్శిగా యానాల దామోదర్ రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శులుగా బోలగాని సత్యనారాయణ, చేడే చంద్రయ్య, కార్యవర్గ సభ్యులుగా బండి జంగమ్మ, కల్లెం కృష్ణ, కొల్లూరి రాజయ్య, ఎండి ఇమ్రాన్, బోడ సుదర్శన్, ఉప్పల ముత్యాలు, చెక్క వెంకటేష్, బచ్చునగోని గాలయ్య, కుసుమని హరిచంద్ర, ఏశాల అశోక్, పల్లె శేఖర్ రెడ్డి, పెరబోయిన మహేందర్, చిగుర్ల లింగం, కురిమిద్ద శ్రీనివాస్ లను ఎన్నుకోవడం జరిగిందని ఈ మహాసభల్లో జిల్లాలోని ప్రధాన సమస్యలపై చర్చించి 15 తీర్మానాలు చేశామని, తీర్మానాలను మహాసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిందని రాష్ట్ర నాయకత్వం ప్రకటించారని యానాల దామోదర్ రెడ్డి తెలిపారు. విలేఖరుల సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులతో పాటు జిల్లా సమితి సభ్యులు ఎలగందుల అంజయ్య, ఉప్పల శాంతి కుమార్, మూల పోచయ్య, వడ్లకొండ భారతమ్మ, మండల కార్యదర్శి దాసరి లక్ష్మయ్య పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, నాయకులు గనబోయిన వెంకటేష్, పులిపలుపుల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# వర్షపు కవర్లు పంపిణీ

బొమ్మలరామారం, మేజర్‌న్యూస్ : మండలంలోని హాజీపూర్ గ్రామంలో రైతు కూలీలకు వర్షపు కవర్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్వామీ వివేకానంద ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు ఫక్కీరు రాజేందర్‌రెడ్డి పాల్గొని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీలకు ఉపయోగకరంగా ఉండే వర్షపు కవర్లను పంపిణీ చేయడం అభినందనీయమాన్నారు.



# ఆకృతి డెవలపర్స్ నుంచి మాకు న్యాయం చేయండి

### – రైతులు చంద్రయ్య, ఇస్తారి



భువనగిరి, మేజర్‌న్యూస్ : వ్యవసాయ భూములను అక్రమంగా కబ్జా చేసిన ఆకృతి డెవలపర్స్ నుంచి మాకు న్యాయం చేయండి అంటూ రైతులు నరముల చంద్ర య్య, బోడపట్ల ఇస్తారి ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. ఈ సందర్భంగా మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో, భువనగిరి పట్టణ శివారులోనీ మా తాతల కాలం నాటి భూమి సర్వే నెంబర్ 83, 88 పట్టాదార్ పాస్ పుస్తకాలు మా పేర మూడు ఎకరాలు కలిగి ఉన్నట్లు తెలిపారు.అక్రమంగా ఆకృతి డెవలపర్స్ శ్రీ గురు హెూమ్స్ నిర్వాణ ఏ.సంకీర్త్ రెడ్డి, సామల సురేందర్‌లు ఆక్రమించడమే కాకుండా మా మీద దాడులకు పాల్పడుతూ, కిరాయి రౌడీలతో బెదిరింపులకు గురి చేస్తున్నారు అని ఆవేదన వ్యక్త పరుస్తున్నారు. అంతేకాకుండా రైతులను మీరు ఇక్కడికి రావద్దు అంటూ బెదిరింపులకు హెచ్చరికలతో భయ భ్రాంతులు కలిగిస్తున్నారు అని తెలిపారు. వ్యవసాయ బావుల దగ్గరకు వెళ్లే దారిని పూర్తిగా కబ్జా చేసి ఎవరికీ తెలియకుండా చదును చేసి, మాదే అంటున్న ఆకృతి డెవలపర్స్ పై చర్య తీసుకోవాలని, ఇప్పటి వరకు కలెక్టర్, తహసిల్దార్ లకు ఫిర్యాదు చేయడం జరిగింది అని అన్నారు. బెదిరింపుల విషయమై పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేకపోయింది అని ఆందోళన వ్యక్తపరిచారు. అక్రమంగా కబ్జా చేసిన వ్యవసాయ భూములను కాపాడి రైతులను ఆదుకోవాలని మొరపెట్టుకుంటున్నారు. ఇకనైనా ఈ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో రైతులకు సరియైన న్యాయం జరగాలని వారు కోరుకుంటున్నారు.

# జూలురి సుశీలమ్మ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న కంకణాల వెంకట్ రెడ్డి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం తీదేడు గ్రామానికి చెందిన జూలురి శ్రీధర్ మాతృమూర్తి జూలురి సుశీలమ్మ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి పాల్గొని ఆమె చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఆయన వెంట తీదేడు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సోనగంటి గోవర్ధనాచారి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉలుపాల శేఖర్ రెడ్డి, ఉలుపాల పురుషోత్తం రెడ్డి, సిమర్ల శ్రీను యాదవ్, మర్రు శ్రీనివాసరావు, జెల్లా వెంకటేశ్వర్లు, వీరమల్ల జగదీష్, ఉడుత శంకరయ్య, వలమోని వెంకటయ్య, సందె దేవయ్య, గ్రామ పెద్దలు మోర కిరణ్, దాసరి మల్లయ్య, నేలపట్ల అంజయ్య తదితరులున్నారు.

# అమ్మకు భరోసా కార్యక్రమం

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః జిల్లా కలెక్టర్ హనుమంతరావు పిలుపుమేరకు గత 6 మాసాలుగా ప్రతిమాసం గర్భిణి స్త్రీల ఇంటికి వెళ్ళి సాధారణ ప్రసవాలు, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల ప్రాముఖ్యత తెలిపుతున్నారు బుధవారం మండలంలోని 9 నెలలు నిండిన గర్భవతుల, ఇంటికి అన్ని శాఖల అధికారులు వెళ్ళి ఆరోగ్య సమాచారం తెలుసుకున్నారు. ప్రభుత్వఆసుపత్రిలో సాధరణ పరిక్ష, వైధ్యులు తెలిపిన మాత్రలను, పౌష్టికాహరం తీసుకోవాలని తెలిపారు. గర్భిణి స్త్రీలకు పండ్లు, పోషకాహర కిట్లు అందించారు. కార్యక్రమంలో మండల వైద్యాదికారి కాటం రాజు, డా సంపత్, పురపాలక కమిషనర్ వెంకట్రాంరెడ్డి, ఎంపిడిఓ సందీప్ కుమార్, సిడిపిఓ వెంకట రమణ, సువర్ణ,శోభరాణి , సూర్యకళ,నరేష్, సత్యనారాయణ, శశికళ, ఝాన్సి తదితరులు పాల్గోన్నారు

# క్రషర్‌మిల్లు చేపడుతున్న బ్లాసింగ్‌తో భయాందోళనకు గురవుతున్న ప్రజలు

### – నిరసనగా 167 జాతీయ రహదారిపై అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నా

### – అధికారులు వచ్చి వెళ్లిన ఆగని బ్లాస్టింగ్





గరిడేపల్లి,మేజర్‌న్యూస్‌ః మండలంలోని కీతవారిగూడెం గ్రామపరిధిలో ఉన్న శ్రీనివాస క్రషర్‌మిల్లు మరోసారి బ్లాస్టింగ్ చేపట్టడంతో గ్రామస్తులు భయాందోళనకు గైరయ్యారు.దీంతో బుధవారం అఖిలపక్షం ఆధ్వర్యంలో నాయకులు 167 మిర్యాలగూడ – కోదాడ జాతీయ ప్రధాన రహదారిపై ఉన్న కీతవారిగూడెం గ్రామంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 26 తేదీన రాత్రి 7:30ల సమయంలో క్రషర్ మిల్లు నుండి వచ్చే భారీ శబ్ధాలతో దాని నుండి వెలువడే విషవాయువులతో ఊపిరిఆడక ప్రజలు ఇబ్బందులకు గురికాగా ఈ విషయంపై తహసీల్దార్ కవిత, ఎస్ఐ నరేష్‌కు ప్రజలు ఫిర్యాదు చేయడంతో వెంటనే స్పందించి వారు గ్రామానికి వచ్చి పరిశీలిన చేసి వెళ్లారు. అనంతరం మరలా ఈనెల 28వ తేదీన శ్రీనివాస క్రషర్ స్టోన్ మిల్ మరోసారి బ్లాస్టింగ్ చేశారు. క్రషర్ మిల్ యజమాన్యం ఏ మాత్రం లెక్కచేయుండా అదే పనిగా బ్లాస్టింగ్ చేస్తున్నందుకు నిరసనగా గ్రామప్రజలు, అఖిలపక్షం ఏకమై ప్రధాన జాతీయ రహదారి 167 పై ధర్నా చేశారు.గత రెండు సంవత్సరముల నుండి క్రషర్‌మిల్లు కెపాసిటి పెంచి దానికి కావాల్సిన రాయిని సేకరించుట కొరకు అధిక మొత్తాలలో పేలుడు పదార్ధాలు తెచ్చి బ్లాస్టింగ్ స్థాయిలను పెంచడం వలన చుట్టూ ఉన్న వ్యవసాయ భూములు భూసారములు కోల్పోయి , వ్యవసాయ బోర్డు పూడిపోయి రైతులు తీవ్రమైన నష్టాన్ని చవిచూస్తూ చాలా ఇబ్బందులు పడుతున్నారు.ఈ విషయమై ఎన్నిసార్లు క్రషర్‌మిల్ యజమాన్యానికి విన్నవించుకున్న ఏ మాత్రం లెక్కచేయకుండా బ్లాస్టింగ్ చేపడుతున్న అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో గ్రామప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ధర్నా అనంతరం అఖిపక్షం పార్టీ నాయకులు మండల తహసీల్ధార్ కవితను కలసి వినతిపత్రం అందచేశారు. ధర్నా కార్యక్ర మంలో అఖిలపక్ష పార్టీ నాయకులు తుమ్మల సైదయ్య, సుందరి వీరరాఘవయ్య, మామిడి వెంకటేశ్వర్లు, కీతా రామారావు, చిట్టిబాబు, బొల్లేపల్లి శ్రీనివాస్, బొమ్మకంటి వెంకయ్య, యల్లావుల నారాయణ, ఆవుల సైదులు, ఇండ్ల వెంకటేష్, పాలెల్లి జంగయ్య, పెండెం ధనమూర్తి, జుట్టుకొండ శ్రీను, చిన్నబ్బాయి, కీత నాగరాజు, తెలబాటి నరేష్, పెండెం ధనమూర్తి, ముత్తినేసి సంజయ్‌బాబు, సుంకరి మోహన్‌రావు, అమరగాని బక్కయ్య, బండారు భిక్షం, చెన్నగాని వెంకటేష్, నర్సింగ్ బుర్రయ్య, పాలెల్లి పెద్ద ముత్తయ్య పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల కోసం ఐఎన్‌టియూసి నిరంతరం పోరాటం

### – ఐఎన్‌టియూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్‌ః కార్మికుల హక్కుల కోసం ఐఎన్‌టియూసి నిరంతరం పోరాటం చేస్తుందని ఐఎన్‌టియూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్ అన్నారు. బుధవారం సిఐటియూ పార్‌బాయిల్డ్ రైస్‌మిల్ డ్రైవర్స్ యూనియన్ నాయకులు బైరు బాలయ్యతో పాటు పలువురు ఐటిఎన్‌టియూసి అనుబంధ సంఘమైన పార్‌బాయిల్డ్ రైస్‌మిల్ డ్రైవర్స్ యూనియన్‌లో నాగన్నగౌడ్ సమక్షంలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా నాగన్నగౌడ్ వారికి ఐఎన్‌టియూసి కండువాలను కప్పి సభ్యత్వాలను అందచేసి మాట్లాడారు. ఐఎన్ టియూసి బలోపేతం కోసం నాయకులు కృషి చేయాలన్నారు.కార్మికుల శ్రేయస్సు కొరకు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి కార్మికుల వెన్నంటే ఉంటారన్నారు. కార్యక్రమంలో ఐఎన్‌టి యూసి నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లంకొండ గురవయ్య గౌడ్,బాక్స్ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, మండల అధ్యక్షులు మేళ్లచెర్వు ముక్కంటి, పట్టణ అధ్య క్షులు రామ రాజు యాదవ్, జానయ్య,మేకపోతుల వీరబాబుగౌడ్, బాలక్రిష్ణగౌడ్ పాల్గొన్నారు.

# బీహార్ ముఖ్యమంత్రి జర్నలిస్టులకు పెన్షన్ పెంచడం హర్షనీయం




తెలంగాణ ప్రభుత్వం కూడా ఈ నిర్ణయాన్ని తీసుకోవాలి ః టిఎస్‌జెఏ రాష్ట్ర అధ్యక్షుడు

సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ ః బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ ఆ రాష్ట్రంలో జర్నలిస్టులకు నెలకు 15వేల రూపాయల పెన్షన్ ప్రకటించడం హర్షనీయమని, ఇది అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదర్శనీయమని తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ (టి.ఎస్.జె.ఏ) వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం కూడా వెనువెంటనే ఈ నిర్ణయాన్ని అమలుపర్చాలని కోరారు. బీహార్ రాష్ట్ర ప్రభుత్వానికి సాధ్యమైన ప్రక్రియ తెలంగాణ ప్రభుత్వానికి ఎందుకు సాధ్యపడదని ప్రశ్నించారు. ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వంపై తాము ఒత్తిడి తేవడానికి యూనియన్లకు అతీతంగా రాష్ట్రంలో ఉన్న ప్రతి జర్నలిస్టు తమ అసోసియేషన్ ద్వారా నిర్వహించబోయే ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని కోరారు. లేదా ఏ అసోసియేషన్ ఈ డిమాండ్లతో కూడిన ఉద్యమాన్ని చేపట్టినా తాము తప్పనిసరిగా పాల్గొంటామని స్పష్టం చేశారు. జర్నలిస్టులపట్ల ఔదార్యంతో ఆ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి ఆ రాష్ట్రంలో జర్నలిస్టులందరూ వారి కుటుంబాలు ఎంతో ఆనందంగా ఉన్నాయని, అలాంటి పరిస్థితులు తెలంగాణ రాష్ట్రంలోని జర్నలిస్టుల కుటుంబాలు కోరుకుంటున్నాయన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి ఉచితంగా సేవ చేస్తూ అర్ధాకలితో కొనసాగుతున్న ఎంతో మంది జర్నలిస్టులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వెంటనే స్పందించాలని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 90 శాతం జర్నలిస్టుల పరిస్థితి ఎంతో దయనీయంగా ఉన్న సంగతి ప్రభుత్వం మరిచిపోవద్దన్నారు. కేవలం 10 శాతం జర్నలిస్టులు మాత్రమే వారు కొనసాగుతున్న మీడియాను అడ్డం పెట్టుకొని శ్రీమంతులుగా మారారని అలాంటివారు జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేస్తున్న ఉద్యమాలను అణిచివేస్తున్న సంగతిని ప్రతి జర్నలిస్టు గుర్తించాలని కోరారు. ప్రతి ఒక్క జర్నలిస్టు చైతన్యవంతులై ప్రభుత్వాల ద్వారా మన హక్కులను సాధించుకునేందుకు తమతో పాటు ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టిఎస్‌జెఏ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దుర్గం బాలు, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గుంటి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు దుస్సా చంద్రశేఖర్, నియోజక వర్గ కోశాధికారి చందుపట్ల శ్రీకాంత్, పట్టణ ఉపాధ్యక్షులు బచ్చులకూరి వెంకన్న, చివ్వెంల మండల అధ్యక్షుడు కుంచం రాంబాబు, పట్టణ సహాయ కార్యదర్శి వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బిసిలకు 42శాతం రిజర్వేషన్ల కొరకు ఉద్యమాన్ని ఉధృతం చేయాలి

చివ్వెంల, మేజర్‌న్యూస్ ః బిసిలకు 42శాతం రిజర్వేషన్లను స్థానిక సంస్థల్లో కల్పించేలా ఉద్యమాన్ని ఉధృతం చేయాలని, రిజర్వేషన్లను బిజెపి వ్యతిరేకించడం అన్యాయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ప్రముఖ వైద్యులు డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్, తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంట్ల ధర్మార్జున్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మహావీర్ ఫుడ్ కోర్టులోని మినీ ఫంక్షన్ హాల్‌లో బుధవారం జనసేవా సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు తగుళ్ల జనార్ధన్ యాదవ్ ఆధ్వర్యంలో బీసీలకు స్థానిక సంస్థలతో పాటు అన్ని రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశానికి వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం కామారెడ్డి డిక్లరేషన్‌కు అనుగుణంగా కులగణనతోపాటు, బీసీలకు 42



శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ క్యాబినెట్ తీర్మానించడం హర్షణీయమని తెలిపారు. ఈ రిజర్వేషన్లను ముస్లింలకు 10శాతం వర్తిస్తాయనే సాకుతో బిజెపి పార్టీ రిజర్వేషన్ల ఆర్డినెన్స్ బిల్లును ఆమోదించకుండా అడ్డుకోవడం బీసీలను మోసం చేయడమేనని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేలా అఖిలపక్షం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం రౌండ్‌టేబుల్ సమావేశం ఏర్పాటు చేయాలని వక్తలు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తెచ్చేలా ఢిల్లీలో ధర్నా చేయాలని నిర్ణయించడం పట్ల వక్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో వివిధ పార్టీల, సంఘాల బాధ్యులు మట్టిపెల్లి సైదులు, వెంకట్, సైదులు, గుండు వెంకన్న, మర్యాద సైదులు యాదవ్, సందీప్, బొల్లెద్దు వినయ్, భద్రబోయిన సైదులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అందుబాటులోకి మన గ్రోమోరు ఎరువులు

### ఏవో అమరేందర్‌గౌడ్



కనగల్,మేజర్‌న్యూస్‌ః గ్రోమోరు ద్వార రైతులకు సేంద్రియ ఎరువులు అందుబాటులో ఉంటాయని ఏవో అమరేందర్‌గౌడ్ అన్నారు. మండలంలోని శేరిలింగోటం గ్రామంలో గ్రోమోరు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువులు,పురుగుల మందులు భూసార పరీక్షలు,డ్రోన్ సేవలు వంటి అన్ని వ్యవసాయ అవసరాలకు అనువైన సేవలు ఈ కేంద్రంలో అందుబాటులో ఉంటాయన్నారు.రైతుల అందరు ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు ప్రతినిధి రాంరెడ్డి,ఏరీయా మేనేజర్ శేషుగారు,మార్కేటింగ్ మేనేజర్ రత్నసునిల్,స్టోర్ మేనేజర్ మదుసుధన్ పాల్గోన్నారు.

# సామాజిక భద్రతా పథకాల్లో ప్రజలు భాగస్వాములు కావాలి

బొమ్మలరామారం, మేజర్‌న్యూస్ : ప్రజా సంక్షేమాన్ని ఉద్దేశించి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సామాజిక భద్రతా పథకాలను ప్రతి ఒక్కరూ బ్యాంకుల ఖాతా ఉండడం ద్వారా సామాజిక పథకాలు పొందగలుగుతారని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ డైరెక్టర్ చన్మయ్ కుమార్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారంతో కెనరా బ్యాంకు సౌజన్యంతో జిల్లా లీడ్ బ్యాంక్ సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత జన సురక్ష ఇన్యూరెన్స్ పథకాల పై అవగాహన కార్యక్రమంలో రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా జిఎం ఎం సుప్రభాత్, ఏజిఎం లక్ష్మీ శ్రావ్యలతో కలసి పాల్గొన్నారు. ఈసంధర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకుల ద్వారా అందించే సామాజిక భద్రతా పథకాలు ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ బ్యాంకుల ద్వారా చిన్న మొత్తాలను పొదుపు చేయడం అలవాటు చేసుకుంటే భవిష్యత్తు అవసరాలు తీర్చడానికి ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల బ్యాంకు మేనేజర్లు అంజన్ కుమార్, పి శిల్ప, కీసర ఆర్థిక అక్షరాస్యత కేంద్రం మండల కో–ఆర్డినేటర్లుఎల్లబోయిన విశ్వనాథ్, నాగరాజు, కౌన్సిలర్లు ఉమ, భాను, నవీన్, బ్యాంకు సిబ్బంది శ్రీధర్, నరేష్, బ్యాంకు కరస్పాడెంట్లు ,మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యునిగా బచ్చునగౌని గాలయ్య ఎకగ్రీవంగా ఎన్నిక

సంస్థాన్ నారాయణపురం (మేజర్ న్యూస్) సిపిఐ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గ సభ్యునిగా బచ్చునగోని గాలయ్య రెండోవ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వలిగొండ మండల కేంద్రంలో నిర్వహించిన సిపిఐ పార్టీ జిల్లా నాలుగోవ మహాసభలో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు బుధవారం విలేకర్లకు ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సిపిఐ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. త్వరలో జరగనున్న స్థానికి సంస్థల ఎన్నికల్లో పార్టీ పోటీ చేసిన అన్ని స్థానాల్లో గెలిపేదిశగా పనిచేస్తానని వెల్లడించారు. తిరిగి రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యేందుకు సహకరించిన సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి, సిపిఐ పార్టీ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# తుంగతుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలబెడతా

## ఎమ్మెల్యే మందుల సామెల్



తిరుమలగిరి మేజర్ న్యూస్ ః తుంగతుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలబెడతానని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ తెలిపారు. బుధవారం తిరుమలగిరి మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1974లో ఇందిరాగాంధీ గరీబ్ హటావో నినాదంతో దేశంలో పేదరికం నిర్మూలన చేయాలని ఉద్యమించి బడుగు బలహీన వర్గాలకు, దళితులకు. గిరిజనులకు ఇండ్లు, భూములు ఇచ్చిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా హయాంలో ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి పేదలను ఆదుకున్న చరిత్ర కాంగ్రెస్ పార్టీకి దక్కిందని అన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబం అధికారంలో దోచుకోని దాచుకున్నారే తప్ప తెలంగాణ ప్రజలను ఎన్నడు పట్టించుకోలేదని అన్నారు. జగదీశ్‌రెడ్డి, కిషోర్, తుంగతుర్తి నియోజకవర్గాన్ని ఇసుక దందా, భూ దందాలతో అక్రమ ఆస్తులు సంపాదించుకున్నారని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 15 కోట్ల మిగులు బడ్జెట్‌తో రాష్ట్రాన్ని కెసిఆర్‌కు అప్పగిస్తే, రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశారని దయ్యబట్టారు. రాష్ట్రం ప్రజల సహకారంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సిఎం రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాడని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత కరెంట్, రేషన్ కార్డులు, సన్నబియ్యం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ లాంటి సంక్షేమ పథకాలతో ప్రజా పాలన నడుస్తుందని అన్నారు. 30 సంవత్సరాలుగా దళితులు ఎదురుచూస్తున్న ఏబిసిడి వర్గీకరణ చేశామని కులగణన చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి దక్కిందని అన్నారు. తిరుమలగిరి మండలంలో 9 కోట్ల 63 లక్షలతో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని 32 కోట్ల 81 లక్షల రైతు రుణమాఫీ చేశామని, 36 కోట్ల 6 లక్షల రైతు భరోసా ఇచ్చామని, 3 కోట్ల 82 లక్షలతో రైతు భీమా కల్పించామని రైతులు పండించిన వడ్లకు బోనస్ 3 కోట్ల 71 లక్షలు ఇచ్చామని అన్నారు. తిరుమలగిరి మండలాన్ని 86 కోట్ల 61 లక్షల రూపాయలతో అభివృద్ధి చేశామని తెలిపారు. సిఎం రేవంత్‌రెడ్డి పేదవాడి ఆత్మగౌరవాన్ని నిలబెడుతున్నారని తెలిపారు. మండలంలోని 6 కోట్లతో జూనియర్ కళాశాల నూతన బిల్డింగ్ నిర్మిస్తామని తొండ గ్రామంలో 200 కోట్లతో ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మిస్తామని, అడ్డగూడూర్ మండలంలో 180 ఎకరాల్లో ఇండస్ట్రీయల్ పార్కు నిర్మిస్తున్నామన్నారు. ఈ ప్రజా పాలన ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఎల్సోజు చామంతి నరేష్, పిఏసిఎస్ చైర్మెన్ పాలేపు చంద్రశేఖర్, ఎంపిడిఓ లాజర్, తహసీల్దార్ హరిప్రసాద్, మండల పార్టీ అధ్యక్షుడు ఎల్సోజు నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ జుమ్మిలాల్, పట్టణ అధ్యక్షుడు వీరేష్, నియోజకవర్గ మీడియా ఇంచార్జి కందుకూరి లక్ష్మయ్య, అధికారులు పాల్గొన్నారు.

# మోటకొండూర్ ఎస్సైగా దేశెట్టి అశోక్



మోటకొండూర్, మేజర్‌న్యూస్ ః మోటకొండూర్ మండల సబ్‌ఇన్‌స్పెక్టర్‌గా దేశెట్టి అశోక్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. అసాంఘీక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని అన్నారు. పోలీసు సిబ్బంది నూతన ఎస్సైకి శుభాకాంక్షలు తెలిపారు. గతములో ఇక్కడ పనిచేసిన ఎస్సై నాగుల ఉపేందర్ ఎల్బీనగర్ పిఎస్‌కు బదిలీపై వెళ్ళారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మునుగోడు మాజీ ఎమ్మెల్యే



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని ఊకోండి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మేడి యాదయ్య - యాదమ్మల కుమారుడు నవీన్ వివాహం పులిపల్పుల గ్రామంలోని విఎస్ ఫంక్షనల్ హాల్ బుదవారం జరిగింది. మేడి యాదయ్య ఆహ్వానం మేరకు మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించినారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మందుల సత్యం, సంయుక్త కార్యదర్శి మదన బోయిన పరమేష్, జిల్లా నాయకులు పోలగోని సైదులు, పలీవేల తాజా మాజీ సర్పంచ్ గజ్జల బాలరాజు, ఉద్యమ నాయకులు మేడి చంద్ర స్వామి, వరంగంటి శంకర్, బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ దోటి కరుణాకర్, పగిల్ల రాము, నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా కొరత తలెత్తకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలి

## మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి





మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రతి బుధవారం నిర్వహించే ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో రెండవ వారం సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ పలు శాఖల ఉన్నతాధికారులతో కలిసి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. వివిధ సమస్యల పరిష్కారం కొరకు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు చేరుకొని ఫిర్యాదులు అందజేశారు.నడవలేని స్థితిలో ఉన్న వృద్ధ దంపతుల వద్దకు నేరుగా ఎమ్మెల్యే వెళ్లి సమస్యలు ఆలకించి ఫిర్యాదును స్వీకరించారు. ఫిర్యా దు దారులకు 15 రోజుల్లో సమస్యను పరిష్కారం జరిగే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తిన అధికారులు వెంటనే పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే గత ప్రభుత్వాల కంటే ముందు గానే సాగునీటిని విడుదల చేసి కాంగ్రెస్ ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకుం దన్నారు. ఎరువుల కొరత లేకుండా, బ్లాక్ మార్కెట్ ధరలు వెళ్లకుండా దుకాణ దారులు రైతులను ఇబ్బందుల గురి చేయకుండా నిరంతరం సంబంధిత శాఖ అధికారులు పర్యవేక్షించాలన్నారు. తమ సమస్య ఏదైనాప్పటికీ ప్రజావాణి కార్యక్ర మం వద్ద ప్రత్యేక అప్లికేషన్లు సిద్ధంగా ఉన్నాయని. సమస్య చెప్తే దరఖాస్తులు వారే నింపి 15 రోజుల్లో సమస్య పరిష్కారానికి సంబంధిత శాఖ అధికారులు కృషి చేస్తారన్నారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ అధికారుల్లో కూడా జవాబుదారితనం పెరిగి సామాన్యులకు మేలు జరుగుతుందన్నారు.అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజలకు సేవ చేసేందుకే ఉన్నామని ఈ అంశాన్ని ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని అన్నారు.

# ఆర్యవైశ్య రాజకీయ రణభేరికి తరలిరావాలి




కోదాడ, మేజర్‌న్యూస్ : ఆర్యవైశ్యులు తమ హక్కుల సాధనకై ఆగస్టు 3న హైదరాబాదులో నిర్వహిస్తున్న రాజకీయ రణభేరికి కోదాడ నియోజకవర్గం నుండి ఆర్యవైశ్యులు పెద్ద ఎత్తున తరలిరావాలని సంఘం జిల్లా అధ్యక్షుడు వెంబడి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలో ఏర్పాటు చేసిన ఆర్యవైశ్యుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. సామాజిక సేవలో అగ్ర భాగాన ఉండే ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదిగేందుకు ప్రయత్నించాలన్నారు. రాజకీయంగా ఎదిగినప్పుడే సమాజంలో గుర్తింపు పొందడంతో పాటు అన్ని వర్గాల వారికి సేవ చేసే అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్ర జనాభాలో మూడు శాతంగా ఉన్న ఆర్యవైశ్యులకు ఎన్నికలలో సీట్లను కేటాయించేందుకు ఏ రాజకీయ పార్టీ కూడా అంతగా ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో మన ఆర్యవైశ్య జనాభా దామాషాలో అన్ని రాజకీయ పార్టీలు సీట్లను కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. రాజకీయ పక్షాలు స్థానాలను కేటాయించనప్పటికీ ఆర్య వైశ్యులు స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేయాలని సూచించారు. దాంతో ఆర్యవైశ్యుల సత్తా ఏమిటనేది రాజకీయ పార్టీలకు తెలుస్తుందన్నారు. అన్ని రాజకీయ పక్షాలు స్థానాల కేటాయింపులో ఆర్యవైశ్యులకు ప్రాధాన్యత కల్పించేంతవరకు ఐక్యంగా పోరాటాలు చేయాలన్నారు. సమావేశంలో వైశ్య సంఘం నాయకులు గరిన శ్రీధర్, పైడిమర్రి వెంకట్ నారాయణ, వంగవీటి రామారావు, పైడిమర్రి నారాయణరావు, వెంపటి మధు, ఓరుగంటి ప్రభాకర్, నూనె నాగన్న, పురుషోత్తం, జనార్ధన్, బండారు శ్రీనివాసరావు, ఇమ్మడి అనంత చక్రవర్తి, వంగవీటి భరత్ చంద్ర, యాదా కిరణ్ కుమార్, కొండే రవికుమార్, ఇరుకుల చెన్నకేశవరావు,గుండా ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# వర్ర వెంకట్ రెడ్డిని పరామర్శించిన నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ



హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా మున్సిపాలిటీ అంగడి బజార్, నిర్మల హైస్కూల్ ఎదురుగా ఉద్యమకారుడు నివాసం నందు తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, మాజీ నల్లగొండ జిల్లా కౌన్సిలర్ల సంఘం అధ్యక్షుడు, వర్ర వెంకట్ రెడ్డికి ప్రమాదవశత్తు కాలు జారిపడి, కాలుకు గాయమై, విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకొని వర్ర నివాసంలో పరామర్శించిన నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అల్లిపెద్దిరాజు యాదవ్, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వడ్డే సతీష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దోరేపల్లి వెంకటేశ్వర్లు,పదో వార్డు బి.ఆర్.యస్ పార్టీ ఇంచార్జి బందిలి పెద్ద సైదులు, హాలియా పట్టణ బి.ఆర్.యస్ యూత్ అధ్యక్షులు పగడోజు సైదాచారి, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు మద్దిమడుగు మార్క్, మూడో వార్డు బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు రావులపాటి ఎల్లయ్య, యువ నాయకులు మారేపాక మల్లికార్జున్ గౌడ్, నాగరాజుగౌడ్, అయితగోని సతీష్ గౌడ్, సుబ్రహ్మణ్యం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.